

హుస్నాబాద్ టౌన్: 20వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ వాల సుప్రజ



హుస్నాబాద్ రూరల్: బంజేరుపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ మానస

# ఎమ్మెల్యే 'వొడితెల'ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత బీఆర్ఎస్‌దే
- బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 14: ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని నాయకులు అన్నారు. పట్టణంలోని 1, 3,4, 5, 6, 7,9,11,12, 18, 19, 20 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి ప్రదాత బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని ఓటర్లకు నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకట నళినీదేవి, పెరుక భాగ్యారెడ్డి, గూళ్ల రాజు, మిర్యాల రమేశ్, బొజ్జ హరీశ్, వాల సుప్రజ, మాజీ కౌన్సిలర్లు పచ్చిమట్ల ప్రతిభ, నమిలికొండ రాజయ్య, ఇంద్రాల సారయ్య, బీఆర్ఎస్ నాయకులు ముప్పిడి రాజిరెడ్డి, కొంకట రవీందర్, వాల నవీన్, పూదరి రవీందర్, కాథాసు థామస్, గందె చిరంజీవి పాల్గొన్నారు.

**కారు గుర్తుకు ఓటేయాలి**

హుస్నాబాద్ రూరల్, నవంబర్ 13 : ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌కు ఓటేసి, గెలిపించాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు. మండలంలోని బంజేరుపల్లి గ్రామంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజిని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సతీశ్‌ను మూడోసారి గెలిపించుకుందాం..**

కోహెడ, నవంబర్ 14 : అభివృద్ధి ప్రదాత హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌ను మూడోసారి గెలిపించుకుందామని ఎంపీపీ కొక్కుల కీర్తి అన్నారు. మండలంలోని మైసంపల్లిలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వొడితెల సతీశ్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.

**కోహెడలో ఇంద్రనీల్ ప్రచారం**

కోహెడ, నవంబర్ 14 : మండలం కేంద్రంలో సోమవారం రాత్రి హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ తనయుడు వొడితెల ఇంద్రనీల్ తన తండ్రి తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం మండల కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖదీర్ ఇంటికి వెళ్లి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పేర్యాల రాజేశ్వర్‌రావు, జాలిగాం శంకర్ , తిప్పారపు నాగరాజు, వేముల రమేశ్ తదితరుల పాల్గొన్నారు.



కోహెడ : మైసంపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ కీర్తి, తదితరులు

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

హుస్నాబాద్, నవంబర్ 14 : హుస్నాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ సమక్షంలో పట్టణంలోని 8, 9 వార్డులకు చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, యువకులు సోమవారం రాత్రి బీఆర్ఎస్‌లో చేరారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 50మంది యువకులు, కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నమిలికొండ జమునారాజయ్య, బీఆర్ఎస్ నాయకులు నమిలికొండ రాజు, చెన్నబోయిన దేవేందర్, బాలయ్య, గంగుల శ్రీనివాస్, గొర్ల దేవేందర్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన అనంతరం ఎమ్మెల్యేను సన్మానించి జై తెలంగాణ నినాదాలు చేస్తున్న యువకులు



బెజ్జంకి : వడ్లూర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ నిర్మల, జడ్పీటీసీ కవిత



అక్కన్నపేట: గండిపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మద్దతుగా ప్రచారం

బెజ్జంకి, నవంబర్ 14 : బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌కు మద్దతుగా మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి మంగళవారం ప్రచారం నిర్వహించారు. గూడెంలో దళిత సంఘాల నాయకులు ప్రచారం చేశారు. ఈ నెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, జడ్పీటీసీ కనగండ్ల కవిత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చంద్రకళ, సర్పంచ్ అనిత, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రసమయిపై అసత్య ప్రచారాలు చేస్తే సహించం

బెజ్జంకి, నవంబర్ 14: ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అసత్య ప్రచారాలు చేస్తే సహించమని ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బండి రమేశ్ అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని, ఎన్నికల సమయంలో వచ్చే కవ్వంపల్లిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు అయిలేని నర్సింహారెడ్డి, బండిపెల్లి రమేశ్, లింగాల వెంకటేశ్, అజయ్, మహేశ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి శివరంజని

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**హుస్నాబాద్ మున్సిఫ్‌కోర్టు జడ్జి శివరంజని**

హుస్నాబాద్, నవంబర్ 14 : విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని హుస్నాబాద్ మున్సిఫ్‌కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శివరంజని అన్నారు. మంగళవారం హుస్నాబాద్‌లోని తెలంగాణ మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. విద్యార్థినులకు వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల దురుసుగా ప్రవర్తించినా, బ్యాడ్ టచ్ చేసినా, హ్యూమన్ ట్రాఫికింగ్‌కు పాల్పడితే కఠినమైన చట్టాలు ఉన్నాయని, వీటి ద్వారా నిందితులకు కఠిన శిక్షలు వేయొచ్చన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే చెడుకు దూరంగా ఉండి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్ తనిఖీ

అక్కన్నపేట, నవంబర్14 : జిల్లా సరిహద్దు అక్కన్నపేట పోలీస్ చెక్‌పోస్ట్‌ను మంగళవారం అడిషనల్ డీసీపీ (శాంతిభద్రతలు)ఎస్.మల్లారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియామవళి ప్రకారం జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్‌ల వద్ద ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 12 పోలీస్ చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్నిరకాల భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. సరిహద్దు చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహించే సిబ్బంది 24గంటలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం అక్కన్నపేట పోలీస్ స్టేషన్ సందర్శించారు.

## సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తికి మద్దతు ధర

హుస్నాబాద్, నవంబర్ 14 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తిపంటకు మద్దతు ధర లభిస్తున్నదని, రైతులు తాము పండించిన పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సుజన్‌బాబు సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణ శివారులోని ఆర్‌కే, గోమాత, బాలాజీ, ఎస్ఆర్ఆర్, మహాలక్ష్మీ కాటన్ జిన్నింగ్ మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల్ పత్తికి రూ.7,020 మద్దతు ధర చెల్లించనున్నట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

సిద్దిపేట అర్బన్, నవంబర్ 14 : సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని రంగధాంపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌర సరఫరాల కమిషనర్ అనిల్ కుమార్ మంగళవారం సందర్శించారు. ఈ మేరకు రైతులతో కొనుగోళ్లు, వసతులపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రంలోని వేయింగ్ స్కేల్ పనితీరును పరిశీలించారు. లారీలు అందుబాటులో ఉంచాలని పౌర సరఫరాల సంస్థ మేనేజర్‌ను ఆదేశించారు.

## జిల్లాలో 24 నామినేషన్లు తిరస్కరణ

సిద్దిపేట అర్బన్, నవంబర్ 14: శాసనసభ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్క్రూట్నీ ప్రక్రియ ముగిసింది. హుస్నాబాద్, గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గాల్లో 24 నామినేషన్లను వివిధ కారణాలతో అధికారులు తిరస్కరించారు. గజ్వేల్ నియోజకవర్గంలో అత్యధికంగా 114మంది బరిలో ఉండగా, 13 మంది నామినేషన్లను తిరస్కరించారు. సిద్దిపేట నియోజకవర్గంలో 37మంది అభ్యర్థులు బరిలో ఉండగా, ఇద్దరి నామినేషన్లు తిరస్కరించారు. దుబ్బాక నియోజవర్గంలో 15మంది బరిలో ఉండగా, ఏడు నామినేషన్లను తిరస్కరించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 34మంది బరిలో ఉండగా, రెండు నామినేషన్లను తిరస్కరించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో మొత్తం 200మంది బరిలో ఉం డగా, 24మంది నామినేషన్లను తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణకు నేడు చివరి తేదీ కాగా, ఎంతమంది అభ్యర్థులు బరిలో ఉంటారనే విషయంపై పూర్తి స్పష్టత రానున్నది.

## మెటీరియల్ రూమ్ పరిశీలన

సిద్దిపేట అర్బన్, నవంబర్ 14 : శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కలెక్టరేట్‌లోని మెటీరియల్ రూమ్‌ను మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ పరిశీలించారు. ఈవీఎం మిషన్లలో వాడే బ్యాటరీలు, పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగదారులకు సంబంధించి పలు పరికరాలు, జిల్లాలో కొత్తగా దాదాపు 28వేల ఓటరు కార్డులు ప్యాకింగ్ ప్రక్రియ వేగవంతం చేసి పోస్ట్ ద్వారా అందించాలని ఆదేశించారు. ఆయన వెంట ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్ ఉన్నారు.